# మార్కెట్లో హైబ్రిడ్ టమోటా 'రక్ష'



మైదుకూరు : ప్రముఖ వాణిజ్య సంస్థ డిసిఎం శ్రీ రామ్ లిమిటెడ్ విత్తన విభాగం శ్రీ రామ్ బయోసీడ్ జెనెటిక్స్ కొత్త సాంకేతికత ద్వారా రూపొందించిన, అధిక దిగుబడి ఇచ్చే హైబ్రిడ్ టమోటా రక్ష విత్తనం ఆవిష్కార కార్యక్రమాన్ని కడప జిల్లా మైదుకూరులో నిర్వహించారు. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు, నర్సరీ వ్యాపారులు, ఈ రక్ష రకం వాడిన రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ రామ్ బయోసీడ్ సంస్థకు హైదరాబాద్‌లో గల పరిశోధన, అభివృద్ధి క్షేత్రంలో ఈ బయోసీడ్ రక్ష అనే టమోటా కొత్త వంగడానికి రూపకల్పన చేశారు. ఈ సంస్థ ఇంతకు ముందు కూడా బయో 2182, 2071 రకాల టమోటా వంగడాలను తయారుచేసి మహారాష్ట్ర, కర్నాటక, మధ్య ప్రదేశ్, గుజరాత్‌లలో విక్రయించారు. హైదరాబాద్ క్షేత్రంలో టమోటా, బెండ, మిర్చిలతో పాటు అధిక దిగుబడి ఇచ్చే అన్ని రకాల కూరగాయలకు రూపకల్పన చేశారు.